17 వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 5 జనవరి 2024 | పేజీలు : 10


## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాలకు న్యాయం

- కడ్తాల్ ప్రజాపాలన గ్రామసభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- జడ్‌పి వైస్ చైర్మన్, జడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచ్ , అధికారులతో కలిసి దరకాస్తుల స్వీకరణను ప్రారంభించిన కసిరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 04): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రణాళికా రూపోందించడం జరిగిందని కల్వకుర్తి ఎమ్యెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మిగతా 2లో

# మోడీ నాయకత్వంలో ఆర్థిక వ్యవస్థ బలపడింది

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి
- మాణిక్యమ్మగూడలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న జోషి





మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 4): భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బలపడిందని కేంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.గురువారం మండలంలోని మాణిక్యమ్మ గూడ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒకప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం అని ప్రపంచంలో అనేవారు ఈ దేశం ఆర్థికంగా చిందరవందరగా అవినీతిలో అక్రమాలలో దేశమంతా దివాల తీసి ఉండేదని, కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత మన దేశ ఆర్థిక పరిస్థితి 10వ స్థానం నుంచి ఐదవ స్థానంకు తీసుకొచ్చారని అన్నారు. ఇప్పుడు మూడవ స్థానానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, మనదేశంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా ముందుకు వెళుతూనే వికసిత్ భారత్ అభివృద్ధి ఫలాలు మొదట గ్రామాలలో ఉన్న నిరుపేదలకు అందరికి చెందాలని అనేక పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. అందులో కొన్ని పేదలకు ఉజ్వల గ్యాస్ కలెక్షన్ దేశంలో ఉన్న పేదలందరికీ ఉచిత రేషన్,సుకన్య సమృద్ధి యోజన.పేదలరు అందరికీ ఉచితంగా జన్ ధన్ యోజన పథకం ద్వారా బ్యాంకులో ఖాతాలు 50 కోట్ల మంది ఖాతాలు తెరిచరని,ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఉచిత వైద్యం,పేద రైతులకు సంవత్సరానికి 6000 కిసాన్ సన్మానిధి కింద అంది స్తున్నారని అన్నారు. నెలకు ఒక్క రూపాయిమరియు నెలకు 30 రూపాయలతో జీవన్ జ్యోతి ప్రధాన మంత్రి ప్రమాద బీమా యోజన. గ్రామాలకు వైకుంఠధామాలు.రైతు వేదికలు. అంగన్వాడి. ఆశ వర్కర్లను. గ్రామాలలో ఉపాధి హామీ.15 ఫైనాన్స్ నిధులు.గ్రామాలలో సిసి రోడ్లు.అనేక పథకాలు జాతీయ రహదారులు ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా అన్ని గ్రామాలకు రోడ్లు ఇలా అనేకము ప్రధానమంత్రి మోడీ ప్రజలందరికీ ఈ పథకాలు ప్రవేశపెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భగీరథ , గొర్రెల పంపిణీ కేంద్ర నిధులతో చేపట్టారని తెలిపారు. మిగతా 2లో

## కాచారం పాఠశాలలో

# "తొలిమెట్టు"అమలు భేష్

- విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందేలా బోధన
- కాచారం పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందన
- జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి



ధారూర్ మేజర్ న్యూస్ (జనవరి 04):ధారూర్ మండలం లోని కాచారం ప్రాథమిక పాఠశాలలో "తొలిమెట్టు"(ఎఫ్ఎల్ఎన్) భేషుగ్గా అమలు చేస్తున్నారని వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి కొనియాడారు. ఈ మేరకు గురువారం ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివాణితో ఫోన్ లో వీడియో కాల్‌లో మాట్లాడారు. మిగతా 2లో

## ఈకో టూరిజంగా... అనంతగిరి గుట్ట

- అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలి
- 213 ఎకరాల విస్తీర్ణంలో టూరిజం పనులు
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి04):

213 ఎకరాలలో అనంతగిరి గుట్టను ఈకో టూరిజం క్రింద అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో ఈకో టూరిజం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అనంతగిరి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కొరకు 213 ఎకరాల విస్తీర్ణంలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో కాటేజీలు, రోడ్లు, పార్కింగ్, కన్వెన్షన్ సెంటర్, ట్రాకింగ్ పాయింట్, అడ్వెంచర్ టూరిజం లాంటి ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు అనంతగిరి పద్మనాభ స్వామి దేవస్థానం, సర్పన్‌పల్లి ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.కోటిపల్లి ప్రాజెక్టుతో సమానంగా సర్పన్ పల్లి ప్రాజెక్టును కూడా టూరిజంలో భాగంగా అభివృద్ధి పరచాలన్నారు. మిగతా 3లో

## వికారాబాద్ నియోజకవర్గాన్ని

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

- ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- మర్పల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్
- లబ్దిదారులకు కల్యాణాలక్ష్మీ,షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మర్పల్లి,మేజర్‌న్యూస్(జనవరి04):వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరు స్తుంద న్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మిగతా 3లో

## మోడీ నాయకత్వంలో ఆర్థిక వ్యవస్థ బలపడింది

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణలో గ్రామాలలో ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం నిధుల ద్వారా జరిగినవి స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఒక చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోయినా కేంద్రం ద్వారా గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు కొనడానికి సిబ్బంది జీతాలకు అనేక అభివృద్ధి పనులకు నిధులు ఇస్తున్నారని అన్నారు. దేశ ప్రజలందరికీ కరోనా టీకాలు ఉచితంగా ఇచ్చారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు పేద ప్రజలకు ఇచ్చారు భారతదేశాన్ని మరో పదిసంవత్సరాల లోపు ప్రపంచంలో ఆర్థికంగా నెంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చేడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు .తెలంగాణలో బిజెపి గెలిస్తే ఉచిత వైద్యం ఉచిత విద్య అందించే వాళ్ళమని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత అంధ్యానాయక్,మాణిక్యమ్మ గుడా సర్పంచ్మాసారం చంద్రయ్య గౌడ్,ఎంపీటీసీ అనిత కృష్ణ నాయక్ , రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, చెవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ , ఏఎస్ రత్నం , డాక్టర్ ప్రేమ్ రాజు యాదవ్, సుధాకర్ శర్మ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి , జిల్లా బిజెపి కార్యదర్శి ఆయిళ్ల యాదయ్య గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు ఎస్ మాధవచారి ,భూపాల్ రెడ్డి ,ఆంజనేయులు తిరుపతిరెడ్డి ,శ్రీనివాసరెడ్డి ,మల్లేష్ యాదవ్ ,అధికారులు కందుకూరు డివిజన్ ఆర్డిఓ సూరజ్ కుమార్,తాసిల్దార్ మహ్మద్ అలీ,ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ కృష్ణ ప్రసాద్ మండల అభివృద్ధి అధికారి నర్సిహులు, మహేశ్వరం సిఐ ముని ఎస్సై సుభాన్ రెడ్డి సర్పంచులు బస్వా శ్రీశైలం గౌడ్ , మనోహర్ రఘుపతి గౌడ్ మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 4): నిరుపేదలను ఆర్థికంగా అభివృఎద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి సభ్యులు భూపతిగల్ల మహిపాల్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో తులేకలన్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా జడ్పిటిసి సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన సామాన్య ప్రజలను అభివృఎద్ధి చేయడానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ సంక్షేమ పథకాలకు నేరుగా ప్రజలే దరఖాస్తు చేసుకొని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేయాలని సూచించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశపెట్టడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృఎపేష్, ఎంపీడీవో వెంకటమ్మ, ఏఈ ఇంద్రసేనారెడ్డి, గ్రామ సర్పంచ్ చిలుక యాదగిరి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్‌లు పంపిణీ

**-మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు -విద్యార్థులు బాగా చదువుకోవాలి**

**-ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి04) : మండల పరిధిలో నల్లవెల్లి గ్రామ. ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు తన తల్లి రాచర్ల ఈశ్వరమ్మ జ్ఞాపకార్థంతో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ,... నల్లవెల్లి గ్రామ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మి పతి గౌడుతో కలిసి విద్యార్థులతో సరదాగా మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని వారు సూచించారు. తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ఏదైనా సాధించాలంటే విద్యతోనే సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య. కొండల్. వెంకటయ్య. హరికృఎష్ణ. ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాలకు న్యాయం





**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వ ఉదాసీనత మూలంగా గ్రామాలు, తాండాల్లో నెలకొన్న ప్రజాసమస్యలన్నిటిని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అత అధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి గ్యారెంటీ పథకాలకు దరకాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 6 గ్యారంటీ పథకాలు పకడ్బందీగా అమలుచేస్తుందని తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వివిధ డిక్లరేషన్లు, పేదల కోసం ఇందిరమ్మ పెళ్లి కానుకతో పాటు సంక్షేమ పథకాల హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసితీరుతుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలంతా గ్యారంటీ పథకాల్లో భాగంగా చేయూత, రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు ఈనెల 6వ తేదిలోగా దరకాస్తులు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం కడ్తాల్, తలకొండపల్లి, అమనగల్ మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ ముంతాజ్ బేగం, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నేనావత్ బీక్యానాయక్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్‌నాయక్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు భాస్కర్‌రెడ్డి, బిచ్యనాయక్, రాంచంద్రయ్య, జహంగీర్, లక్ష్మయ్య, క్యామ రాజేష్, భానుకిరణ్, శ్రీకాంత్, విజయ్, చందు, మహేష్, నరేష్, శ్రీశైలం, రమేష్, శివ పాల్గొన్నారు.

# ఫార్మా రైతులు... ఎవరు ఆందోళన చెందొద్దు

**▶▶ ఫార్మా కంపెనీలు రావు... పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం ▶▶ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శాటిలైట్ టౌన్ షిప్ ఏర్పాటు ▶▶ రైతుల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ▶▶ మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ▶▶ భూ సమస్యలను పరిష్కరించండి ▶▶ కాంగ్రెస్ పార్టీ నేతలను కోరిన ఫార్మా రైతులు ▶▶ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసి.. భూ సమస్యలను పరిష్కరిస్తాం ▶▶ మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 04): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని. ఫార్మా రైతులు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను చూసి ఫార్మా రైతులు ఎవరు ఆందోళన చెందుతుందని మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం యాచారం మండల కేంద్రంలో తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఫార్మా రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రితో పాటు కొంతమంది మంత్రులు డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేశారు. ఇబ్రహీంపట్నం. మహేశ్వరం. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఫార్మసిటి రద్దు ప్రకటన చేయడంతో రైతులందరూ సంబరాలు చేసుకోవడం అందరికీ తెలిసిన విషయమేనన్నారు. కానీ ఫార్మా కంపెనీలే కాకుండా... పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడంతో ఫార్మా రైతులు గందరగోళానికి గురయ్యారు. హైదరాబాదుకు అతి దగ్గరగా ఉన్న రంగారెడ్డి జిల్లా. మెదక్. మహబూబ్నగర్ జిల్లాలకు పరిశ్రమలకు అనువైన ప్రాంతమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. అలాంటి ప్రాంతంలో శాటిలైట్ టౌన్ షిప్. ఏర్పాటు కోసం కృఎషి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో భట్టి విక్రమార్క. సీతక్క. జీవన్ రెడ్డి ఇద్దరు మంత్రులు పర్యటన చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ మూడు ప్రాంతాల ప్రజలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కొంతమంది పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై సోషల్ మీడియాలో ఫార్మా పేరుతో తప్పుడు ఆరోపణలు ఆయన తప్పు పట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూ కుంభకోణాలు జరిగినయని. మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే ప్రతిపాదన చేసిందో. అవసరం లేకున్నా.. వేల ఎకరాలను భూములను సేకరించడం చాలా దుర్మార్గమన్నారు. అసెంబ్లీలో ఫార్మా రైతులతోటి అనేకసార్లు కలిశామని.. ఈ ప్రాంతాన్ని పరిశ్రమల ద్వారానే అభివృఎద్ధి చేయాలని దూర దృఎష్టితో ఆలోచిస్తున్నారని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఏది ఏమైనా ఫార్మా రాదు అని... బలంగా రైతులకు కాంగ్రెస్ పార్టీ నేతలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పి సిసి రాష్ట్ర కార్యదర్శి మర్రి నిరంజన్ రెడ్డి. ఈసీ శేఖర్ మామ. మాజీ ఎంపీపీలు. రాచర్ల వెంకటేశ్వర్లు. జ్యోతి శ్రీనివాస్ నాయక్. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్. సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి. ఎంపీటీసీలు ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. కోర్ర అరవింద్ నాయక్. ముత్యాల వెంకటరెడ్డి. ఇటికాల లక్ష్మారెడ్డి. ఫార్మాసిటీ ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : పాఠశాలలు, కళాశాలలకు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలకు ఆరు రోజులు సెలవులు ఇచ్చింది. ఈ నెల 12వ తేది నుంచి 17వ తేది వరకు సెలవులు ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యా సంచాలకులు ప్రకటన జారీ చేశారు. మిషనరీ పాఠశాలలకు మినహా.. అన్ని పాఠశాలలకు ఈ సంక్రాంతి సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. 12వ తేదిన సెలవులు ప్రారంభం కానున్నాయి. 13వ తేదిన రెండో శనివారం కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక 14 న ఆదివారం భోగి పండుగ వచ్చింది. 15వ తేదిన సంక్రాంతి కాగా, 16న కనుమ పండుగ ఉంది. ఇక 17వ తేదిన ప్రభుత్వం పాఠశాలలకు అదనంగా సెలవు ఇచ్చింది. దీంతో మొత్తం ఆరు రోజులు విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. 18వ తేదిన అన్ని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నట్లు ప్రకటనలో వెల్లడించింది. ఇంటర్మీడియట్ బోర్డు సైతం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. ఈ నెల 13వ తేది నుంచి 16వ తేది



వరకు ఉంటాయని పేర్కొంది. పాఠశాలలకు ఆరు రోజులు సెలవులను ఇవ్వగా జూనియర్ కళాశాలలకు మాత్రం కేవలం నాలుగు రోజులు మాత్రమే పండుగ సెలవులను మంజూరు చేసింది. 17 తేది నుంచి విద్యార్థులు తిరిగి కళాశాలలకు హాజరు కావాల్సిందేనని తెలిపింది. ప్రైవేట్ విద్యాసంస్థలు సిలబస్ పేరిట పండుగ సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## యాదాద్రి లక్ష్మీనర్సింహా స్వామివారిని దర్శించుకున్న జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీత రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్ (జనవరి 04): వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి గురువారం సాయంత్రం యాదాద్రి లక్ష్మీనర్సింహా స్వామివారిని దర్శించుకున్నారు. జడ్పీ చైర్ పర్సన్ కు ఆలయ అధికారులు ప్రోటోకాల్ తో సాదర స్వాగతం పలికి బ్రేక్ దర్శనం కల్పించారు.

## గుర్తు తెలియని వాహనం "డీ"?

● ఓ వ్యక్తి మృతి ● కరణ్ కోటి ఎస్సై మధుసూదన్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (జనవరి04):గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బలమైన గాయం కావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. కరణ్ కోట్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ...వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన కురువ దస్తగిరి (20 )సంవత్సరాలు( మృతుడు ) కర్ణాటక రాష్ట్రం చిన్ చెల్లి తాలూకా మిరియానం గ్రామంలో పని నిమిత్తం తన బైక్ వెళ్లి తిరుగు ప్రయాణంలో కుత్లపూర్ బ్రిడ్జి సమీపంలో తాండూరు నుండి చి%శీ%చోలి వెళ్లే గుర్తుతెలియని వాహనం "డి "కొట్టడంతో బైకుపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే చెందారు. తల్లి అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతామని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తాండూర్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## కీసరలో వైభవంగా అయోధ్య శ్రీరామ అక్షింతల శోభా యాత్ర



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04): అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతల కలశాల శోభా యాత్ర గురువారం కీసరలో వైభవంగా జరిగింది. గ్రామానికి చేరు కున్న అక్షింతల కలశాలకు గ్రామ దేవత శ్రీ బంగారు మైసమ్మ ఆలయం వద్ద స్వాగతం పలికిన గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భక్తులు మంగళ వాయిద్యాలతో శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయానికి ఊరేగింపుగా తెచ్చి పూజలు నిర్వ హించారు. భక్తులు కాశాయ జెండాలతో జై శ్రీరాం నినాదాలు చేస్తూ శోభాయా త్రలో పాల్గొన్నారు. శుక్రవారం నుండి కీసరలో పవిత్ర శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు కీసర శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## ఈకో టూరిజంగా... అనంతగిరి గుట్ట

**మొదటిపేజీ తరువాయి...** హైదరాబాద్ నుండి అనంతగిరి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రోజుకు కనీసం 5000 మంది పర్యాటకులు సందర్శించవచ్చని, 1000 మంది వరకు రాత్రిపూట బస చేసే అవకాశం ఉన్నందున, దీనికి తగ్గట్టుగా పార్కింగ్ తో పాటు అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్తు లాంటి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో కలిసి చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, టూరిజం అధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ చలమారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి మాధవి, ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ సుమలత వారి బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...



మర్పల్లి ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

**మొదటిపేజీ తరువాయి...** ప్రజాపాలన కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఆరవ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని,ప్రస్తుతం అందుబాటులో లేని వారికి తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అర్హులందరూ వినియోగించుకోవాలని తెలిపారు.లబ్ధిదారులకు నష్టం వాటిల్లకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 98 చెక్కులను యధావిధిగా అందజేయడం జరుగుతుందని, మునుముందు లక్ష 116 తో పాటు తులం బంగారము లేదా లక్షా అరవై వేల రూపాయల చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.సంక్షేమ పథకాలు ప్రతి పేద ఇంటికి చేరేలా అమలు పరుస్తామని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు కూడా ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేపడుతామని, అదేవిధంగా రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 15 వేల రూపాయలు చొప్పున అందిస్తామని ఆయన తెలిపారు. రైతు భరోసా పథకం కౌలు రైతుల కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అందించే బాధ్యత నాపై ఉందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని రోడ్ల ఏర్పాటుకు 300 కోట్లు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదనంగా రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వానికి 150 కోట్ల రూపాయల మంజూరుకై ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన గ్రామసభ అనంతరం శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహబూబాబీ, వికారాబాద్ఆర్డీవో విజయ కుమారి, మండల ప్రత్యేక అధికారి అనిత, జడ్పీటీసి మధుకర్, ఎంపీపీ బట్టు లలిత, ఎంపీటీసీ సంగీత, పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాచారం పాఠశాలలో "తొలిమెట్టు"అమలు భేష్

**మొదటిపేజీ తరువాయి...**



పాఠశాలలో విద్యార్థులు.

విద్యార్థులకు సుల భంగా పాఠాలు అర్థమయ్యేలా, వారిలో నైపుణ్యం పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడాన్ని అభినందించారు. వీడియో కాల్ చేసి విద్యార్థులతో సునీతారెడ్డి మాట్లాడారు. టీ ఎల్ ఎం పద్దతిలో చెప్పే విద్యాబోధన తమకు పాఠాలు బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు సునీతారెడ్డి కి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. మొద టి, రెండు తరగతుల విద్యార్థులు కూడా ఇంగ్లీషు భాషలో మాట్లాడడం పై సునీతారెడ్డి ముగ్దురాలయ్యారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన లభిస్తుంధనడానికి కాచారం పాఠశాలనే నిదర్శనమన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయురాలు శివాణిని, ఉపాధ్యాయురాలు అనురాధను ప్రత్యేకంగా అభినందించారు.

## కెసిఆర్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 04): బషీరాబాద్ మండలం పరిధిలోని అల్లాపూర్, క్యాద్గిరా, కొర్విచైడ్ గానీ, కోత్లపుర్, తదితర గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభల ద్వారా 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా జడ్పిటిసి పదవిలో ఉన్న కొత్త పెన్షన్ కొత్త ఇల్లు కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని దోస్థితిలో గత ప్రభుత్వాలు ఉండే కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారిగా 6 గ్యారంటీలను అమలు చేసే ఉద్దేశంతో మొదటగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా మిగిలిన మహాలక్ష్మి చేయూత ఇందిరమ్మ ఇండ్ల గ్యారెంటీ ల కోసం దరఖాస్తు తీసుకోవడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధితో తెలిసిపోతుందన్నారు. ప్రజల మీద ప్రేమతో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క నాయకత్వంలో మనోహర్ రెడ్డి సహకారంతో తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించే బాధ్యత తమదేనని జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, స్థానిక సర్పంచ్ పట్నం లక్ష్మమ్మ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 04): ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి కాటం రామచంద్రయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కెరవెల్లి దేవనోనిగూడా గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అర్హులైన పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరిదేవిక, శివారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కాటం నర్సింలు, మోయిన్ పాషా, విజయ్ కుమార్, వెంకట దాస్, జమీల్, ఆలీబాబా, దేవనగూడ గ్రామంలో సర్పంచ్ బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, చిన్న నారాయణ పెద్ద నారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు పరుస్తుంది



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) ః కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు పరుస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్ అన్నారు. గురువారం రేగడి ఘనాపూర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్‌ను శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ రాజకీయాలతో పాటు మండల రాజకీయలపై చర్చించారు. అనంతరం ఇంచార్జీ భీంభరత్ మాట్లాడుతూ.... పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంకు

**-కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్**

దూరమైందని, ప్రజాసమస్యలను పరిష్కారం చేసేందుకే ప్రజాపాలన కార్యక్రమం తీసుకువచ్చిందన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 6వ తేది వరకు గ్రామ సభలు జరుగుతున్నాయన్నారు. తర్వాత కూడా మండల కార్యాలయాల్లో కూడా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి 4నెలలకు ఒకసారి కూడా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చివరి రోజు 6వ తేదీ ఉదయం శనివారం 10గంటలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీం భరత్ రానున్నారని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల నాయకులు ఈదులపల్లి రాములు తెలిపారు. జిల్లా, మండల పార్టీ కమిటీ, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తిప్పని అంజిరెడ్డి, ఈదులపల్లి రాములు, సీహెచ్ రాజేష్, అల్లాడ హరిశ్వర్‌రెడ్డి, టి.అంజిరెడ్డి, గొంగుల్లి కృష్ణ, మంగలి మాణయ్య, బి.యాదయ్య, పి.దయానంద్, పి.జంగయ్య, రాయికంటి జంగయ్య, కంకంటి రాములు, రాయికంటి మాణిక్యం తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

## -ప్రజాపాలనకు మంచి స్పందన వస్తుంది
## -జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 04) : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుందని జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జాపాల, రంగాపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఎంవిఎస్ ప్రసాద్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందకుండా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నహీదా బేగం, డబ్బికార్ మమత,



ఉపసర్పంచ్‌లు మల్లప్ప, జంగారెడ్డి, ఎంపీటీసీలు శేఖర్ రెడ్డి, నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు బిక్షపతి, నాయకులు దశరథ, ఆవుల మల్లేష్, చేతాల సంజీవ, ఒరుగంటి లింగమయ్య, మహేష్ గౌడ్, మాధవ రెడ్డి, ఇటికల గోవర్ధన్ రెడ్డి, కోటి నాయక్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నందిగామ నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 04): నందిగామ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి. ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సి.ఐగా పనిచేస్తున్న సురేష్ హైద్రాబాద్‌లోని బాలనగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో మేడ్చెల్ డి.ఐ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ప్రసాద్ నందిగామకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు గురువారం నూతన సి.ఐ ప్రసాద్ బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ మండలంలో శాంతిభ్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## 16 నదుల నీటితో పాటు శ్రీరామ పాధుకలు దర్శనం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మణికొండ మున్సిపల్‌లోని శివాలయంలో భక్తుల దర్శనార్థం భారతదేశంలో ఉన్నటువంటి 16 నదులు గంగా, యమున, సరయు, నర్మదా, కావే రి, తుంగ్రభద్ర, సింధూ, బ్రహ్మపుత్ర తదితర నదుల నుండి తీసుకువచ్చిన గంగను, మరియు శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు వారు అయోద్య నుండి కళశంలో తీసుకువచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా భక్తులు దర్శనం చేసుకొని పుణీతులు అయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జీ స్కూల్ ఓనర్ భాస్కర్ రెడ్డి, గురుస్వామి కె.ప్రభాకర్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు బి.రవికాంత్‌రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం డిసిపిగా సునితారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 4): రాచకొండ కమిషనరేట్‌లోని మహేశ్వరం డిసిపిగా సునితారెడ్డి నియ మితుల య్యారు. మహేశ్వరం డిసిపిగా కొనసాగిన చింతమనేని శ్రీనివాస్‌ను రాజేంద్రనగర్‌కు బదిలీ అయ్యారు. బుధవారం రాత్రి ఐపీఎస్‌ల బదిలీల ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**- మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో దరకాస్తు చేసుకున్నవారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా చూడాలని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. గ్రామసభల్లో ఇచ్చిన దరకాస్తులు ఎట్టి పరిస్థితుల్లో కూడ బుట్టదాఖలు కాకుండ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండలో సర్పంచ్ జర్పుల హీరాదేవి ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రాఘవులు, ఏపిఎమ్ నర్సింహ్మా, ఏపిఓ నర్సింగ్, ఏఇఓ రాజేష్‌నాయక్‌లతో కలిసి మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలోని జర్పులతాండ, దుబ్బతాండ, మక్తతాండ, జంగుతాండలకు చెందిన 160మంది ప్రజలు గ్రామసభలో ప్రభుత్వ పథకాలకు దరకాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాఘవులు మాట్లాడుతూ మండలంలో గురువారం జర్పులతాండతో పాటు కూభ్యతాండ, పల్లెతాండ, నర్సంపల్లి గ్రామపంచాయతిల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించగా జర్పులతాండలో 160 దరకాస్తులు, కూభ్యతాండలో 261 దరకాస్తులు, పల్లెతాండలో83, నర్సంపల్లిలో 67మంది దరకాస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్పులతాండ ఉపసర్పంచ్ నేనావత్ జైపాల్‌నాయక్, బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, ఉపాధిహామి టెక్నికల్‌అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతి పాలకవర్గసభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు, తాండాల ప్రజలు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామాలయ నిర్మాణం చారిత్రాత్మకం

- నర్సంపల్లిలో ప్రజలకు రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే అందిన అక్షింతల పంపిణీ
- కార్యక్రమానికి హాజరై అక్షింతల విశిష్టత వివరించిన బిజెపి మహిళామోర్చా రాష్ట్ర నాయకురాలు తుమ్మేటి నర్మదవెంకట్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04):

5 శతాబ్దాల అనంతరం ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని ప్రభుత్వ హాయంలో అయో. ద్యలో రామమందిరం నిర్మాణం జరుగడం చారిత్రాత్మకమని భారతీయ జనతా పార్టీ మహిళామోర్చా రాష్ట్ర నాయకురాలు తుమ్మేటి నర్మదవెంకట్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఖ్యాతిగాంచిన రామయ్య ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మాణం చేయడం జరిగిందని, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22న పునఃప్రతిష్టాపనోత్సవాలను వైభవంగా జరిపేందుకు ఏర్పాటుగావిస్తున్నట్లు తెలిపారు. మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే ఈనెల 3న అందిన కలశం, అక్షింతలను స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఉంచి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం ఇంటింటికి పంపిణీ గావించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్‌తో కలిసి బిజెపి మహిళామోర్చా రాష్ట్ర నాయకురాలు తుమ్మేటి నర్మద వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై స్వామివారి అక్షింతలను ప్రజలకు పంపిణీగావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోధ్య నుండి అక్షింతలను తమ నర్సంపల్లి గ్రామానికి పంపిన రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, రామభక్తులు మాధ వాచారి, శేఖర్‌రెడ్డి, తిరుపతాచారి, వెంకట్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, కామల్ల బుచ్చయ్య, పోలే లక్ష్మయ్య, ద్రోణాచారి, నరేష్, మధుకర్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లూయిస్ బ్రెయిలీ అంధుల లిపి కనుక్కోవడం అనేది చాలా గొప్ప విషయం

★ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



.సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి04)ః లూయిస్ బ్రెయిలీ అంధుల లిపి కనుక్కోవడం అనేది చాలా గొప్ప విషయమని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సుహాల్‌లో మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అందులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....లూయిస్ బ్రెయిలీ అంధుల లిపి కనుక్కోవడం అనేది చాలా గొప్ప విషయమని దీని ద్వారా చాలా మంది దివ్యాంగులు ఈ లిపిని ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగారన్నారు.అందుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీకి ఆయన చేసిన కృషిని గుర్తుంచుకొని ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అంధుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని, దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కూడా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ జయరాం నాయక్, వెంకటేశ్వరమ్మ ,కాంత రావు, సీనియర్ అసిస్టెంట్ జహీరుద్దీన్, రాములు, ఎఫ్ ఆర్ ఓ వెంకటేష్,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

తహసిల్దార్ విజయ్ కుమార్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 04)ః మండలం లోని చెల్లపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. గురువారం ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని చల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తులను ఎలా నింపుతున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరించిన తర్వాత ప్రతి ఒక్కరికి రసీదు అందించాలని అధికారులు అధికారులకు సూచించారు. గ్రామసభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీపీ పటేల్ విజయకుమార్, సర్పంచ్ కిష్టమ్మ, బాల్ రాజ్, ఆర్ ఐ చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, కరెంట్, లైన్ మెన్ మహిపాల్, మాజీ సర్పంచ్ శరణ్యయ్య, వార్డ్ మెంబర్ సుంకరి శ్రీనివాస్, రాజప్ప ,సూర్య రిపోర్టర్ శ్యామ్ సుందర్, సి. మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజా పాలనకి విశేష స్పందన

## ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ



ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం.

యాలాల్, మేజర్ న్యూస్ (జవరి 04)ః :యాలాల్ జనవరి 04 సూర్య యాలాల్ మండలం:పరిధిలో గురువారం తిమ్మాయిపల్లి,అచ్యుతపూర్,రాస్నం గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నారు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని యాలాల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజా పాలన అన్నారు.ఇంటింటికి సంక్షేమ పథకాలు దరఖాస్తులను స్వీకరించి అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు.ప్రజా పాలన అభయ హస్తంకు అందరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.అందరు నా కుటుంబ సభ్యుల భావించి సంక్షేమ పథకాలను అమలు చేసే బాధ్యత తీసుకుంటున్నారు.యాలాల ప్రత్యేక అధికారి శంకర్ నాయక్,ఎమ్మార్వో మునిరోద్దీన్,ప్రత్యేక అధికారులు పర్యవేక్షించారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ అధ్యక్షులు భీమప్పతిమ్మాయిపల్లి సర్పంచ్ నాగమణి రాములు,అచ్యుతపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,రాస్నం సర్పంచ్ సురేఖమధు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు స్వయం ఉపాధితో

# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

డిఆర్డిఒ అడిషనల్ పీడీ కే. నరసింహులు



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్డిఒ అడిషనల్ పీడీ కే. నరసింహులు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ సిడ్బి అధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి, వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు 25వేల ఆర్థిక సహాయాన్ని 43 మందికి అందించారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడ్బి ప్రతినిధి దక్షిణామూర్తి ,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మి, పి ఎన్ శ్రీనివాస్, ఉదయ్ కె ,జిల్లా కో ఆర్డనేటర్ రామేశ్వర్, కమ్యూనిటీ లీడర్లు సంజీవరావు, రాములు, శ్రీశైలం, యాదయ్య లబ్ధిదారులు బాలరాజు, వెంకటయ్య శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంత్రి సీతక్కను కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 04) : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లను కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్జకుంట నర్సింహా, మెట్టు రమేష్, బింగి రాజేందర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, మంతెన సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలి

డిపిఒ తరుణ్ కుమార్



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ఃఅర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో సర్పంచ్ వెంకటమ్మ చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సంక్షేమాలు అందించే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కరీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, సీనియర్ నాయకులు కనకం మొగులయ్య, మాజీ అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎస్‌కెఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(జనవరి04)ఃమర్పల్లి మండల పరిధిలోని కొత్లపూర్ గ్రామంలో బుధవారం దండు అంతయ్య (79) మృతి చెందాడు.అదే విధంగా కాల్ కూడా అడివయ్య (78) గురువారం ఉదయం మరణించాడు.అట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతుల అంత్యక్రియలకు ఒక్కొక్కరికి 5 వేల చొప్పున 10 వేల రూపాయలు పంపగా స్థానిక నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ తో కలిసి మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గేటు శ్రీకాంత్, ప్యాట వైద్యనాథ్, పట్లూర్ నాగేష్, వదండ శ్రీను పాల్గొన్నారు.

# నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ రేసులో యువ నాయకుడు దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 04) : నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్‌లో యువనాయకుడు దుడ్డు ప్రణయ్ ఉన్నట్లు స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్‌ఎస్ యుఐ అధ్యక్షుడిగా గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని నాయకులు తెలిపారు. అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు జైలులో ఉండి ఎన్నో అక్రమ అరెస్టులు తట్టుకొని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడిగా భారత్ జోడో యాత్రను కూడా నియోజకవర్గంలో విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర్వాదం పుష్కలంగా ఉన్నాయని, యువనాయకుడిగా పదవి వారించి అవకాశం ఉందని స్థానిక నాయకులు చర్చిస్తున్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓటు వేయడంలో దుడ్డు ప్రణయ్ తన వంతు ప్రదర్శించినట్లు స్థానికంగా ప్రజలు అనుకుంటున్నారు. నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయ్యేలా ఉన్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## దుప్పట్లను పంపిణీ చేసిన మనీష్‌గౌడ్ అయ్యప్ప స్వామి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 04) : మానవత్వం పరిమళించేలా మనీష్ అయ్యప్ప స్వామి తనలోని మానవత్వాన్ని చాటు కుంటున్నారు. చలి తీవ్రత ఎక్కువ అవ్వడంతో రోడ్లపై పడుకునే యాచకులు చలికి తట్టుకోలేని చలించి వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. బుధవారం అర్ధరాత్రి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లపై చలికి వణుకుతూ పడుకున్న యాచకులకు దుప్పట్లను పంపిణీ చేసి తన మంచి మనసును మనీష్ గౌడ్ స్వామి చాటుకుంటున్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్04):డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన మహే శ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి యేలిమేటి అమ రేందర్ రెడ్డి.గురువారం సెక్రట రీయాట్ లోనీ మల్లు భట్టి విక్ర మార్కను వారి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్వరం లోని ప్రజల సమస్యల గురించి ఆయనకు వివరించారు వై.అమరేందర్ రెడ్డి.

## జోరుగా అభయహస్తం ధరఖాస్తులు




మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మణికొండ మున్సిపల్ లోని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ధరఖాస్తులు జోరుగు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని 7,8,9 వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ధరఖాస్తు కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం అభయహాస్తం 806 ధరఖాస్తులు, ఇతర అవసరాలకు 502 ధరఖాస్తులు, మొత్తం 1308 ధరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. దివ్యజ్యోతి, ఏఈ సాయి మౌనిక, కౌన్సిలర్ పద్మారావు, లక్ష్మీనారాయణ, కో అప్షన్ సభ్యులు తాజుద్దిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) ః భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేసన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గురువారం చేవెళ్ల పట్టణంలో మెంబర్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాడుతుందన్నారు. కావున అందరూ ఎస్ఎఫ్ఐలో భాగ్యస్వామ్య కావాలని అందరూ ఎస్ఎఫ్ఐ మెబర్‌షిప్ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, కుమార్, రవి, నారాయణ, రమ్య ప్రియాంక తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి చేరిన అయోధ్య రాములవారి అక్షింతలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 04)ః అయోద్య రామ మందిరం నుండి తీసుకువచ్చిన శ్రీరాముని అక్షింతలు మణికొండ మున్సిపల్ శివాలయంలో పూజలు నిర్వహించి గురువారం మణికొండ శివపురి కాలనీలో ప్రతి ఇంటింకి తిరుగుతూ, అలాగే అమృత సాయి రెసిడెన్సి అపార్ట్‌మెంట్, ఎస్ ఎం సాయి హిల్స్ అపార్ట్‌మెంట్‌లో వాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదిన జరుగబోయే శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట తర్వాత ప్రతి ఇంట్లో ప్యామిలీ ఇంట్లో అక్షింతలను తలపై వేసుకొని 5దీపాలను వెలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, బిజెవైఎం అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, వినోద్, శివపురి కాలనీ అధ్యక్షులు దేవేందర్‌సాగర్, ప్రధాన కార్యదర్శి రామస్వామి, కమిటి సభ్యులు కె.కృష్ణ, కె.బాలక్రిష్ణ, శివగంగ, నాగిరెడ్డి, వి.మధు, శ్రీను, సత్యనారాయణ, అశోక్, శ్రీనివాస్, రవిసాగర్, కురుమూర్తి, గోపి, రాజ్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లికి బస్ సౌకర్యం కల్పించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 4) ః చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గురువారం తంగడపల్లి గ్రామస్థులు వికారాబాద్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. తంగడపల్లి గ్రామానికి గత 50ఏళ్ల నుండి బస్సు సౌకర్యం ఉండేదని, లాక్‌డౌన్ కారణంతో 2సంవత్సరాలు నుండి తమ గ్రామానికి బస్సు రావడం లేదని తెలిపారు. కొత్తపల్లి, తలారం బస్సులలో వచ్చి 3కిలో మీటర్ల నడుచుకుంటూ తంగడపల్లి గ్రామానికి రావాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటిలలో మహిళలకు ఉచిత బసు సౌకర్యం ఉన్నందున తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. తంగడపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు కళాశాల విద్యార్థులకు వృద్దులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినతి ఇచ్చిన వారిలో గ్రామస్థులు శ్రీశైలం, పాండుయాదవ్, ఆంజనేయులు, రాఘువేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సలీమ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుపై స్పష్టతనివ్వాలి

- మండల ఏర్పాటుకు గెజిట్ విడుదలై, అభ్యంతరాల స్వీకరణ పూర్తిచేసి 6 నెలలు గడుస్తున్నా అధికారుల నుండి స్పష్టత లేదు
- ప్రజలకు ఆమోదయోగ్యమైన రెవెన్యూ గ్రామాలతో తక్షణమే ఇర్విన్ కొత్త మండలాన్ని ఏర్పాటుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలి : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 04): రాష్ట్ర ప్రభుత్వం ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుపై తక్షణమే స్పందించి స్పష్టతనివ్వాలని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ కోరారు.మాడ్గుల మండలంలోని 9 రెవెన్యూ గ్రామపంచాయతిలతో ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసి, ప్రజల నుండి అభ్యంతరాల స్వీకరణ సైతం పూర్తిచేసి 6 నెలలు గడుస్తున్నా స్పష్టతనివ్వడంలో సంబంధిత అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేయడం తగదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో దళపతిగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఇర్విన్ మండల ఏర్పాటుకు సంబంధించిన గెజిట్ విడుదల చేయడం జరిగిందని, ఇర్విన్‌ను కొత్త మండలంగా ఏర్పాటుచేస్తే ఇర్వీన్ పరిసర గ్రామాలు, తాండాలకు రహదారి వ్యవస్థ మెరుగుపడడమే కాకుండ ఈ ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇర్విన్ మండల కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలాలు, భవనాలు అందుబాటులో ఉండడమే కాకుండ స్థానికంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆయుర్వేద వైద్యశాల, పశువైద్యశాల ఉన్నట్లు తెలిపారు. మాడ్గుల మండలంలోని కొన్ని గ్రామపంచాయతిల ప్రజలు తమను ఇర్విన్‌లో కలుపొద్దని విన్నపించడం జరిగిందని , ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి సౌలభ్యంగా వుండేలా ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుకు అవసరమైతే సమీప మండలాలైన వెల్దండ, చారకొండల్లోని కొన్ని గ్రామాలను కలుపుకొని కొత్త మండల ఏర్పాటుప్రక్రియ వేగవంతం చేయాలని దళపతిగౌడ్ కొరారు.

## శ్రీరాముని అక్షంతల వితరణ





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 04) కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతలు ఆర్‌ఎస్ఎస్ సభ్యులు, సర్పంచ్ ఏనుగు శ్రావణితో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జనవరి 22న జరుగుతుందని ప్రజలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో సాంబయ్య, మనోహర్ గుప్త, శ్రీనివాస్ గుప్త, సామల దయాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కందుకూరు మండల కేంద్రంలో సంయోజక్ శ్రీనివాస్ జీ, ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు. బజరంగ్ దళ్, ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను యాది మరవొద్దు

● విద్యార్థులకు యువకులకు బంగారు భవిష్యత్తు దిశగా అడుగులు వేద్దాం ● మేము-సైతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 04)ః పేద మధ్యతరగతి విద్యార్థులకు అప్పన్న హస్తం అందించాలని ఉద్దేశంతో నేను సైతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మన్నెగూడ జే కే ఫంక్షన్ హాల్ లో నేషనల్ బెస్ట్ సొసైటీ అవార్డు గ్రహీత డీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య ఏర్పాటు చేసిన మేము సైతం కార్యక్రమానికి ముఖ్య అతితులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద విద్యార్థులను వెలికి తీసి వారికి బంగారు భవిష్యత్తును ఇయ్యాలని ఒక గొప్ప సంకల్పంతో పెంటయ్య చేస్తున్న మేము సైతం కార్యక్రమం చాలా గొప్పదని ఆయన వ్యాఖ్యానించారు. మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారుగా 10,000 మంది విద్యార్థులకు మేము సైతం కార్యక్రమాన్ని ఇవ్వడం చాలా గొప్ప విషయమని ఉపోద్ఘాటించారు విద్యార్థులు యువకులు తల్లిదండ్రులను యాది మరువకుండా వారికి సేవలు చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ క్రమశిక్షణతో సమాజాన్ని గౌరవించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి పునాది వేయాలన్న మీ గొప్ప సంకల్పానికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. అమ్మానాన్న లేరని అధైర్య పదోద్దని వారికి అండగా ఉంటానన్న వారి మాటల భరోసా ఏమిచ్చిన మీ రుణం తీర్చలేమన్నారు మీ ఆర్థిక రాజకీయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని తెలిపారు. మీరు మునుముందు మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపీపీ భగవాన్ దాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అజీమ్ పటేల్, బాలమణి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, మాజీ సర్పంచ్ రాములు, సొసైటీ డైరెక్టర్ రాములు నాయక్, మండల ఎస్టీ సెల్ నాయకులు పరశురాం, నాయకులు వెంకట గౌస్ పటేల్, సాయన్న, అల్తాఫ్ సుభాష్, దశరథ్ రమేష్, మండల విద్యాధికారి హరిచంద్ర నాయక్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, సేవక్ వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డికి

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలిపిన ప్రతాప్‌సింగారం సర్పంచ్ వంగూరి శివశంకర్



**మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వంగూరి శివశంకర్.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 04) : నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి గురువారం ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామ సర్పంచ్ వంగూరి శివశంకర్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొరుబోతు గోవర్ధన్, గ్యార సుధాకర్, బండిరాల లలీత, బండిరాల భార్గవి, జున్ను హంసమ్మ, నాయకులు జున్ను శ్రీనివాస్ గౌడ్, బండిరాల శివకుమార్, బండిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే దేయ్యంగా

# శ్రీ రాజమాత ఫౌండేషన్ కృషి

– అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి



**ఆహారం ప్యాకేట్లు అందిస్తున్న ఉదయ్ కుమార్ రెడ్డి.**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 04) : పేదల ఆకలి తీర్చడమే ద్యేయంగా శ్రీ రాజమాత ఫౌండేషన్ నిరంతం కృషి చేస్తుందని అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ వికలాంగుల కాలనీలోని వికలాంగులకు ఆహార ప్యాకేట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అనాధలకు, వృద్దులకు నిత్యం అన్నధాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అంతే కాకుండా వికలాంగులకు మూడు చక్రాల బండ్లు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు కుమార్, సంతోష్ రెడ్డి, అనుష, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ముద్దాయిపేట

# రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 4): బొంరాస్‌పేట్ మండల కేంద్రానికి సరిహద్దులో ఉన్న ముద్దాయిపేట గ్రామంలో వెలిసిన శ్రీ జగన్మాత రేణుక ఎల్లమ్మ తిరుణాల జాతర ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం అమ్మవారి అభిషేకం, చండీ హోమం, సిడె, లొంక హనుమాన్ మందిరంలో భజన మండలి సభ్యులతో భజనలు, శనివారం చుక్క బోనం, సిరిగాయిపేట గ్రామస్థులతో భజన కార్యక్రమాలు, రథోత్సవం, సంగాయిపల్లి గుట్ట తండా, తుపిరిల గడ్డతండా పరిసర ప్రాంతాల బంజార మహిళలు, పురుషులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు.

# అభయహస్తం ఆరు గ్యారంటీలను

## సద్వినియోగం చేసుకోవాలి



**రేగడిమైలారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు**

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 4): ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటన్నగౌడ్, తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రేగడిమైలారం, బొంరాస్‌పేట్ గ్రామాల్లో ప్రజాపాలన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి చంద్రప్ప, శ్రీశైలం, కుమ్మరి గుండప్ప, వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**బొంరాస్‌పేట్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్**

## నేడు మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి

# కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈ నెల 5న,నేడు శుక్రవారం (14) మెడికల్ ఆఫీసర్ ల పోస్టులు భర్తీకి (కాంట్రాక్టు పద్దతిన) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘునాథ స్వామి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజర్ కావచ్చని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఎం.బీ.బీ.ఎస్ విద్య ఉత్తీర్ణత తో పాటు, ఆ సర్టిఫికెట్ టీ.ఎస్ మెడికల్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్‌లో నమోదు చేసుకుని ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు బయో – డాటాతో పాటు అన్ని సర్టిఫికెట్ల ధ్రువీకరణ పత్రాలు , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో ఈ నెల 5వ, తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖా అధికారి కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హజర్ కావాలన్నారు. అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత వెబ్ సైట్ నుండి సమాచారం పొందవచ్చని, పోస్టుల భర్తీలో రిజర్వేషన్లు అమలు జరుగుతాయని కూడా డా: రఘు నాథ స్వామి తెలిపారు.

# పౌర సరఫరాల సంస్థ గోదాములో ఆకస్మిక తనిఖీ

● నిర్ణీత సమయానికీ సరుకులను చౌకధరల దుకాణాలకు సరఫరా చేయాలి ● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 04)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఏఎంసీ నిర్వహించబడుతున్న కీసర లోని పౌరసరఫరాల సంస్థ గోదాంలు ఘట్కేసర్ మరియు కాప్రా అదనపు కలెక్టర్ డి .విజయేందర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. గోదాంలోని బియ్యం మరియు ఇతర సామగ్రి నిల్వలను మరియు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం ఇన్చార్జ్‌లకు 100% తూకం వేస్తూ నిర్ణిత సమయానికి సరుకులను చౌకధరల దుకాణాలకు సరఫరా చేయాల్సిందిగా మరియు ఆ సమయానికి ఆ గోదాంలో ఉన్నటువంటి చౌకధరల దుకాణాల డీలర్లకు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా లబ్దిదారులకు సరుకులు నిర్ణిత సమయములో అందేలా చూడాలని చౌకధరల దుకాణాల డీలర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. రాజేందర్ మరియు కీసర మండలం తహసీల్దారు యు. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ద్వారా దరఖాస్తుల స్వీకరణ

## ఎంపీడీవో రమేష్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 4): మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామంలో మండల పరిషత్ అధికారుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం సజావుగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పట్నం లక్ష్మమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో మన గ్రామానికి పెద్ద ఎత్తున ఇండ్లు పెన్షన్లు సాంక్షన్ చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులుగా ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ, సరేలే శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు ప్రజల నుంచి ఎ చ్చి న దరఖాస్తులు నింపి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి శ్రావణ్ ఉప సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించాలి

- 77 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ
- జల్ పల్లి ప్రజలకు నూతన శుభాకాంక్షలు సబితారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి04):కేసిఆర్ ప్రభుత్వం అందించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లతో పాటు అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. జల్ పల్లి జేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన 77 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.జల్ పల్లి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనపై పూర్తి విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మూడోసారి గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించారని, జీవితాంతం రుణపడి ఉంటానని, ఇంకా బాధ్యతగా పనిచేస్తానన్నారు. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లతోపాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కేసిఆర్ అమలు చేశారని వాటిని కొనసాగించాలని సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. రానున్న కాలంలో ఈ చెక్కులతోపాటు తులం బంగారంతో లబ్ధిదారులు అందుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలోని మంజూరైన, ఎన్నికల కోడ్ తో లబ్ధిదారులకు అందించలేకపోయామని, చెక్కులు పొందిన వారు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. ఈ ఒక్క రోజే సుమారు 179 మందికి ఒక కోటి 79 లక్షలకు సంబంధించి చెక్కులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, ప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, బాలాపూర్ తాసిల్దార్ మాధవి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ వసంత, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విరిగి పడిపోవడానికి
# సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం
### – నిద్రమత్తులో విద్యుత్ అధికారులు



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యుత్ అధికారులు నిద్ర మత్తులో తూగుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని షాదన్ ఆసుపత్రి ముందు బీజాపూర్ ప్రధాన రహదారి ఫుట్ పాత్పై ఉన్న విద్యుత్ స్తంభం విరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ ఫూట్ పాత్ నుంచి ప్రతిరోజు వందలాది మంది ఉదయం సమయాల్లో వ్యాయామం వాకింగ్ చేస్తూ ఉంటారు. ఇంత ప్రమాదకరంగా విరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులపై పాదాచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



అక్రమ ఇసుక రవాణాకు పాల్పడి పోలీస్స్టేషన్కు తరలించబడ్డ ట్రాక్టర్

మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 04): మాడ్గుల మండలం కలకొండ సమీపం లోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్07 యుకె 9226 నంబర్ గల ట్రాక్టర్ను పట్టివేసి ట్రాక్టర్ డ్రైవర్పై కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు గురువారం తెల్లవారుజామున ఉదయం 4గంటల సమయంలో గస్తీలో ఉన్న పోలీసులు కలకొండ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను గుర్తించి వెంటనే పోలీస్స్టేషన్కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ అయిన మాడ్గుల మండలం పకీరతాండకు చెందిన రామావత్ నరేందర్పై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాతో పాటు ప్రజాపంపిణి బియ్యం కొనుగోళ్ళు, విక్రయాలు, తరలింపుకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను
# తప్పులు లేకుండా రిసిస్టర్లో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి
- వికారాబాద్ మండలం అత్తెల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.



వికారాబాద్ రూరల్,మేజర్న్యూస్(జనవరి04)ః ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను తప్పులు లేకుండా రిసిస్టర్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం ఆయన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మండలం అత్తెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు హాజరై ఆకస్మీకంగా తనిఖీ చేశారు.ప్రజా పాలనలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన బృందాలు నిర్వహిస్తున్న కౌంటర్లు, ఆయా పథకాల కింద వస్తున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. అప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించడమే కాకుండా, కౌంటర్లు అన్నింటిని తిరిగి పరిశీలించారు. రిజిస్టర్ల నిర్వహణపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన అన్ని దరఖాస్తులను తప్పులు లేకుండా రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం రూపొందించిన ఒకే ఒక దరఖాస్తుతో అన్ని గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకోని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్,జడ్పీ డిప్యూటి సీఈఓ సుభాషిణి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసులపైన
# దృష్టి పెట్టి, జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసులు తగ్గించాలి

- జిల్లాలో నేరాల నియంత్రణకు కృషి చేయాలి
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి వెల్లడి
- డిసిఆర్బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ కోటిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి04)ః జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి,జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్స్ బ్యూరో వింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి డిసిఆర్బి వింగ్ కి సంబందించిన ఫైల్స్ ను, రికార్డ్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో డిసిఆర్బి ఒక ముఖ్యమైన విభాగమని,డిసిఆర్బి నందు పని చేసి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరణ చేసుకోవాలి తెలిపారు. పోలీస్ స్టేషన్ లలో క్రైం ను, దొంగతనలను,ఆత్మహత్యలను, రోడ్ ఆక్సిడెంట్ లను మొదలకు వాటిని నియంత్రించడానికి పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలను ఆయన తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుటలో ప్రముఖ పాత్ర వహించాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న చోరీ కేసుల పైన దృష్టి పెట్టి తరుచుగా నేరాలకు పాల్పడుతున్నారని వారిపట్ల రికార్డ్సులను ఏర్పాటు చేసుకొని సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ ఏర్పాటు చేయాలన్నారు.అయినాను వారి పద్ధతి మార్చుకొని వారిపైన పీడీ యాక్ట్ లు నమోదు చేయాలని ఆయన సూచించారు.ఈ చలాన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఆర్బి డీయస్పీ జానయ్య,డిసిఆర్బి సీఐ వెంకటేశం,డిసిఆర్బి ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డిసిఆర్బి అధికారులు.

# 6 గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ



ప్రజాపాలనలో దరఖాస్తులను పరిశీలిస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్డీవో పీడీ కృష్ణన్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 4): ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణకు గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి, నాగారం గ్రామాల్లో తహసీల్దార్ బి.విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు ప్రజాపాలన సదస్సులు నిర్వహించా రు. ప్రజాపాలన సదస్సులను డీఆర్డీవో పీడీ, ప్రజాపాలన నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో పీడీ కృష్ణన్, కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో అభయ హస్తం ఆరు గ్యారంటిలు మహాలక్ష్మి, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఆయా గ్రామాల సర్పంచ్లు వెంకట్రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.



ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

# లీజులు ఉంటేనే నాపరాతి తవ్వకాలు

- అక్రమ తవ్వకాలకు విద్యుత్ కనెక్షన్లు నిలిపి వేయాలని కరెంటు అధికారులకు రాతపూర్వకంగా లేఖ
- నాపరాతి అక్రమ తవ్వకాలపై మెజర్మెంట్ చేసి భారీగా జరిమానా విధిస్తామన్న ఏడీ జాకబ్





అక్రమంగా ఏర్పాటు చేసిన నాపరాతి కట్టింగ్ మిషన్ను పరిశీలిస్తున్న ఏడీ జాకబ్, ఆర్ఎస్ఐ రమేష్

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 04)ః తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్, సంగెంకలాన్, ఓగీపూర్, కోటబాస్పల్లి, సిరిగిరిపేట్తదితర గ్రామాల్లోని నాపరాతి గనుల్లో ఎవరైనా లీజులు లేకుండా తవ్వకాలు జరిపితే వాటిపై చర్యలు తీసుకుని భారీ ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందని తాండూరు మైన్స్ ఏడీ శామెల్ జాకబ్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం తాండూరుమండల పరిధిలోని సంగెంకలాన్ గ్రామ శివారులో అక్రమంగా తవ్వుతున్న సర్వేనెంబర్-109ని సందర్శించి పరిశీలించారు. గ్రామ సర్పంచ్ మేఘనాథ్గౌడ్ ఫిర్యాదు మేరకు అట్టి గనిని సందర్శించగా, అదే గ్రామానికి చెందిన వ్యక్తి 3 లీ మీటర్ల లోతు వరకు తవ్వకాలుజరిపారని, దానిపై ఏ లెవల్ తవ్వకాలు చేపట్టారు, ఎంత మేరకు నాపరాతిని కట్ చేశారు. ఎన్ని మీటర్ల లోతు, ఎంత ముడి సరుకును తవ్వకాలు జరిపారనే దానిపై సమగ్ర వివరాలు సేకరించారు. ఈ నాపరాతి గనికి విద్యుత్ శాఖ నుంచి మీటరు తీసుకోవడానికి అనుమతి ఉందా, ఎంత బిల్లు చెల్లిస్తున్నారనే విషయంపై విద్యుత్ శాఖ ఏఈ నాయుడును అడిగి తెలుసుకున్నారు. వెంటనేలైన్మెన్ నరేందర్ను అక్కడికి పిలిపించుకుని సమగ్ర వివరాలు చేపట్టారు. అయితే విచారణలో ఆ గనికి అనుమతులు లేవని, విద్యుత్ శాఖ నుంచి కూడా కనెక్షన్ ఇచ్చినట్లు కూడా సమగ్ర వివరాలు లేవని తెలిపారు. అయితే ఇదంతా అక్రమంగా కొనసాగుతున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. దీనిపై సమగ్ర వివరాలు సేకరించి భారీ ఎత్తున జరిమానా విధించడం జరుగుతుందన్నారు.నాపరాతి గనుల్లో లీజుదారులు లీజు ఉంటేనే నాపరాతి తవ్వకాలు జరపాలని లేకుంటే అటువంటి లీజుదారులపై చర్యలు తప్పవనిహెచ్చరించారు. త్వరలోనే మండల పరిధిలోని మల్కాపూర్ సర్వేనెంబర్-74, 115, ఓగీపూర్ సర్వేనెంబర్-2, 129, కరన్కోట్ సర్వేనెంబర్-34 తదితర ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా అక్రమ కనెక్షన్లపై విద్యుత్ శాఖ అధికారులకు అక్రమ కనెక్షన్లు తొలగించే విధంగా లేఖరాస్తానని తెలిపారు. తమ విచారణలో అక్రమ తవ్వకాలు జరుపుతున్నట్లు నిర్ధారిస్తే అట్టి నాపరాతి గనులపై భారీ ఎత్తున పెనాల్టీ విధించడంజరుగుతుందన్నారు. ఇప్పటికైనా అక్రమ తవ్వకందారులు లీజులు తీసుకుని తవ్వకాలు జరపాలన్నారు. త్వరలోనే మల్కాపూర్, కో-టబాస్పల్లి, ఓగీపూర్ గ్రామాల్లో పర్యటించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఆయన వెంట ఆర్ఎస్ఐ రమేష్-తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకాలు

- ప్రజా పాలనకు దరఖాస్తులు చేసుకోవాలి
- తాండూరు జెడ్పీటీసీ మంజుల, డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్
- మండలంలోని గ్రామాల్లో కొనసాగిన ప్రజా పాలన





తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ః అర్హులైన పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తాండూరు జెడ్పీటీసీ గౌడిమంజుల వెంకటేశం, డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్' అన్నారు. గురువారం తాండూరు మండలం జినుగుర్తి, గోనూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి తాండూరు జెడ్పీటీసీ గౌడి మంజుల వెంకటేశం, రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రామ్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జినుగుర్తిలో సర్పంచ్ పట్లోళ్ల రత్నమ్మ, ఎంపీటీసీ సీతాబాయి ఆధ్వర్యంలో, గోనూర్లో సర్పంచ్ గోవింద్ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమాలకు తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డి, ఎంపీఓ రతన్ సింగ్, ఏఈ రజిత, ఆర్ఐ బాలరాజ్, విద్యుత్ ఏఈ కేవీ నాయుడు అధికారులతో కలిసి రవిదర్ గౌడ్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చె.వస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. పేదలకు అవరసమైన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజా పాలన చేపట్టిందన్నారు. అభయ హస్తం పేరుతో స్వీకరిస్తున్న దరఖాస్తులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందిస్తుందన్నారు. ప్రజా పాలనకు అర్హులైన పేదలందరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్, సర్పంచ్ గోవింద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నేతలు భాస్కర్ రెడ్డి, గడ్డంనర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, జినుగుర్తి శ్రీనివాస్ గౌడ్, శ్యామప్ప, అజ్మత్ అలీ, ఉప సర్పంచ్ అశమ్ అలీ, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీరాంలింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మండలంలోని చెనెష్ పూర్, కొనాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో గ్రామ సర్పంచ్ జెట్టూరు రామమ్మ, ఎంపీటీసీ సాయిరెడ్డి, ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం కింద ఆరు గ్యారెంటీల :దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, నేతలు కలాల్ రాజుగౌడ్, ప్రవీణ్ గౌడ్, ఆర్.భీంరెడ్డి, ఆంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్ప్రశాంత్ గౌడ్, శేఖర్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఐవెల్లి గ్రామంలో ప్రజా పాలనలో అభయ హస్తం కిందదరఖాస్తులు చేసుకునేందుకు పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ స్వప్న జ్యోతి చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమంలో తహసీల్దార్తారా సింగ్, ఎంపీఓ రతన్ సింగ్, ఏఓ రజిత, ఆర్ఎస్ఐ బాలరాజ్, పలు శాఖల అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న జ్యోతిమాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చంద్రశేఖర్రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 4): ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటి పథకాల కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన సదస్సులో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. గురు వారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని, పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్రెడ్డి ప్రజా పాలన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రూన హత్యల నియంత్రణ చట్టం అమలు కొరకై స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### డి.ఎం.హెచ్.వో డా: రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 04)ః జిల్లాలో బ్రూణ హత్యల నియంత్రణ చట్టం అమలుకు, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సలహాలు, సూచనలివ్వడానికి, జిల్లా కమిటీలో పని చేయడానికి గానూ ప్రభుత్వ గుర్తింపు పొందిన జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సభ్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు మేడ్చల్-మల్కా జిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘు నాథ స్వామి తెలిపారు. ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 5న, ఉదయం నుంచి సాయంత్రం 5 గంటలలోగా కలెక్టరే ట్లోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయం లోని, మాస్ మీడియా విభాగంలో సంప్రదించాలన్నారు. ఇందుకు గానూ స్వచ్ఛంద సంస్థ రిజిస్ట్రేషన్ పూర్తి ధృవపత్రాలతో దరఖాస్తుచేసు కోవాలన్నారు. ఇతర సమాచారం కోసం డిప్యూటీ డెమో వి. అంజయ్య (9490138813) ను సంప్రదించ వచ్చని కూడా ఆయన సూచించారు.

## శ్రీరామ నామంతో మారుమోగిన కుల్కచర్ల

### అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు



ఊరేగింపుగా బయలుదేరిన హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 04)ఃఅయోధ్యలోని శ్రీరామ మందిరం లో పూజలు నిర్వహించి ప్రతి ఇంటికి అందించేందుకు అయోధ్య నుండి కుల్కచర్ల మండల కేంద్రానికి వచ్చిన అక్షింతను కుల్కచర్ల మండల హిందూ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో అక్షితలను ఊరేగింపు నిర్వహించారు. కుల్కచర్లలోని చెర్ల హనుమాన్ దేవాలయం నుండి కుల్కచర్ల అయ్యప్పస్వామి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ సర్పంచ్ సౌమ్యావెంకట్రాం రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు బొల్గాని శ్రీధర్ రేడ్డి, గాదే మహిపాల్ ముదిరాజ్, వివిద పార్టీల నాయకులు, గ్రామస్తులు, హిందూ ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 04):మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా అధికారులు ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను స్వీకరించి వారికి రిసిప్ట్ ఇవ్వాలని తెలిపారు.ప్రతి ధరఖాస్తును పరిశీలించి కంప్యూటర్లో ఆన్లైన్ చేస్తామని ఎలాంటి సందేహాలు ప్రజలకు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ అనూష రామ్ రెడ్డి, ఎంపీటీసీ రవి,తహసిల్దార్ భువనేశ్వర్, ఏఈఓ సంజీవ్, ఎంపీఓ షఫీఉల్లాఖాన్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి ప్రజా సమస్య సమస్యలన్నిటిని పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సంయుక్త న్యాయం చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు .గురువారం కడ్తాల్ మండలంలో అమనగల్లు మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం 6 గ్యారంటీల పథకాలు ప్రవేశపెట్టిందని వివిధ డిక్లరేషన్ల పథకాలు మరియు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీలలో భాగంగా చేయూత పెన్షన్, రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి, విద్యా యువ వికాసం మరియు ఇందిరమ్మ ఇండ్లు అలాగే పేదల కోసం ఇందిరమ్మ పెళ్లి కానుక వంటి అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో శ్రీమతిసోనియా గాంధీ కలలుగన్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఈ ఇందిరమ్మ రాజ్యంలో సంపూర్ణ పాలన అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి అన్ని రకాల ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం, అమనగల్ మండలానికి సంబంధించిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైనకల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మన కల్వకుర్తి ప్రాంతవాసి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం మన అదృష్టమని వారి పాలనలో మన నియోజకవర్గాన్ని మరియు మన జిల్లాని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలుసంపూర్ణ మద్దతు తెలపాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఆయన ఈ సందర్భంగాధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అధిక సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక తహశీల్దార్ ముంతాజ్ బేగం, ఆమనగల్ తాసిల్దార. సిహెచ్ లలిత.జడ్పిటిసి దశరత్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కడ్తాల్, అమంగల్ , తలకొండపల్లి, మండలాల ఎంపీ టీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మానయ్య . కృష్ణ. వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి04):ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.జల్ పల్లి మున్సిపాలిటీ షాహీనగర్, ఎర్రకుంట చౌరస్తాలో బైక్ పై వెళ్తున్న వ్యక్తి రోడ్డు సరిగ్గా లేని కారణంగా తన బైక్ సడన్ గా స్కిట్ కావడంతో అటుగా వస్తున్న టిప్పర్ లారీ టైర్ వెనుక భాగంలో పడిపోయాడు. అది గమనించని లారీ డ్రైవర్ టైరు వెనుక భాగం అతని తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి శ్రేణుల నిరసన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ నందు గల ఎర్రకుంట చెరువులో గత సంవత్సర కాలంగా కొద్ది కొద్దిగా కబ్జాలు చేస్తూ సగం చెరువుని ఆక్రమించుకోవడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో ఇరిగేషన్ ఎమోసి లేకుండా అనుమతులు ఇచ్చిన హెచ్ ఎం డి ఏ మున్సిపల్ అధికారులకు సహకరించిన రెవెన్యూ అధికారుల వైఖరిపై అలాగే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్







మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 134, ప్రగతి నగర్ నందు కలిగిన ఏకైక చెరువు ఎర్రకుంట అక్రమ నిర్మాణంపై బిజెపి పలుసార్లు కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఇరిగేషన్ ఎన్వోసీ లేనందున హెచ్ఎండిఏ ఇచ్చిన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ఎండిఏ కమిషనర్కి లెటర్ రాసి నెల రోజులు గడిచిన అనుమతులు రద్దు చేయకపోవడం చూస్తేనే అవినీతికి, ఆక్రమణకు హందా అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తోందన్నారు. హెచ్ఎండిఏ నిజాంపేట్ మున్సిపల్ అనుమతులు రావడానికి స్థానికంగా ఉన్న కార్పొరేటర్, మేయర్ భర్త ముడుపులు తీసుకుని సహకరించడమే కాకుండా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలము, చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో రెవెన్యూ ఎన్ఓసి ఏ విధంగా ఇచ్చారని? ప్రశ్నించారు. చివరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ భూమి, చెరువు నందు ఎన్నికల సమయంలో భారీ ముడుపులు తీసుకొని అనుమతులు ఇచ్చారన్నది స్పష్టమవుతుందన్నారు. ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారికి సహకరిస్తున్నారని అన్నారు. వాస్తవం ఏమిటంటే ఎర్రకుంట ఐరన్ ఫెన్సింగ్ తొలగించి కబ్జా చేసుకుని నిర్మాణ ప్రయత్నాలు చేస్తున్నారని గత మే నెలలో బిజెపి ఫిర్యాదు చేసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుపోవడం అలుసగా చేసుకున్న కబ్జాదారులు దర్జాగా చెరువు ఆక్రమించుకొని, కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ ఫెన్సింగ్ వేసుకొని, మరికొన్ని ప్రాంతాల్లో అనుమతి లేకుండానే అక్రమ మార్గంలో హందా నుండి అనుమతులు పొంది (చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ఆక్రమించుకుని నిర్మాణంపై ఇప్పటివరకు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు చర్యలు తీసుకోకుండా వారికీ ప్రత్యక్షంగా, పరీక్షంగా చెరువు కబ్జాకు సహకరిస్తున్న అన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చెరువు ఆక్రమించుకొని, ఆక్రమా అనుమతులు పొంది, అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, చెరువు ఆక్రమించుకున్న కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడెకరాలు 134 సర్వేలో చూపిస్తుండగా, ఇరిగేషన్ ప్రకారం రెండెకరాలు ఏ విధంగా నోటిఫికేషన్ చేస్తారని దీని సరిదిద్దాలని సూచించారు. ఐరన్ పెన్సింగ్ వేసి చెరువును రక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయత పార్టీ జిపిఆర్ లేఔట్ కాలనీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున చెరువు వద్ద నిరసన దీక్ష చేస్తామని అవసరమైతే హైకోర్టు నాశ్రయించి చెరువును కాపాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, సెక్రెటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, రంగనాయకులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా అదృశ్యం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 04): వివాహితమైన మహిళ అదృశ్యమైన ఘటన కందుకూరు మండలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీ గఫూర్ నగర్ కు చెందిన యాచారం కర్ణాకర్ తండ్రి సామేల్ కూలి కులం ఎస్సీ వయస్సు 38 సంవత్సరాలు 11 సంవత్సరాల క్రితం వినోద వయస్సు 35 సంవత్సరాలు వివాహం జరిగింది. ఇద్దరు మగపిల్లలు సంతానం కలిగి ఉన్నారు. కూలి పని చేసుకుంటూ వారు సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నారు. 3వతేది బుధవారం రాత్రి చిన్న విషయంపై ఒకరితో ఒకరు గొడవ పడ్డారు. గురువారం ఉదయం అతని భార్య ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. ఇప్పటివరకు ఆమె తిరిగి రాలేదు పొరుగు ఇంటివారి ఇళ్లల్లో, బంధువుల ఇళ్లకు వెతికన ఆచూకీ లభ్యం కాలేదన్నారు. దానిపై ఆమె కరుణాకర్ భర్త పోలీస్ స్టేషన్‌కు వచ్చి తప్పిపోయినట్లు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నగరంలోని రాష్ట్ర మంత్రి నివాసగృహ సముదాయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ న్యూస్,కందుకూరు